షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 327  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్  శనివారం 12 అక్టోబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 327 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 12 October 2024 PAGES : 8 PRICE : 5/-



### కొత్త మద్యం షాపులకు

## పోటెత్తిన్న దరఖాస్తులు

- అమెరికా, యూరప్ నుంచి కూడా రిజిస్ట్రేషన్లు!
- ఏపీలో మొత్తం 3,396 వైన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ
- వైన్ షాపుల నోటిఫికేషన్‌కు భారీ స్పందన
- ఈ రాత్రి 7 గంటలకు ముగిసిన్న దరఖాస్తు గడువు
- సర్కారుకు దండిగా ఆదాయం..!
- అల్లూరి జిల్లాలో 40 మద్యం దుకాణాలకు 869 దరఖాస్తులు
- శుక్రవారం ఒకే రోజు 20వేల వరకు దరఖాస్తులు
- ప్రభుత్వానికి రూ.1600కోట్లకుపైగానే ఆదాయం సమకూరుతుందని అంచనా

### ఔట్ డోర్ ప్రోగ్రాంలు వద్దు..

# సోషల్ మీడియా ముద్దు

- నెలన్నర లోపే వైసీపీ సోషల్ మీడియా ఖాతాలను ఆ పార్టీ యాక్టివేట్ చేసుకుంది
- మొదట్లో కొన్నాళ్లు తాడేపల్లిలోని జగన్ నివాసం సమీపంలోని విల్లాల్లో ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకలాపాలను నిర్వహించారు
- పోలీస్ కేసులు, సాంకేతిక కారణాలతో మరో ప్రాంతానికి తమ బృందాలను ఆ పార్టీ తరలించేసింది




నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు సోషల్ మీడియా ఎప్పుడో వేదికై పోయింది.ఏపీ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల ప్రయేయం మొదలయ్యాక అధికారాన్ని చేరుకోడానికి, అధికారాన్ని నిలబెట్టుకోడానికి సోషల్ మీడియానే వేదికగా మారింది. ముసుగు ముఖాలతో సోషల్ మీడియాలో చేసే ప్రచారమే పార్టీలకు ఊపిరి పోస్తోంది. అన్ని పార్టీలు కొన్నేళ్లుగా ఇదే పంథాలో పయనిస్తున్నాయి. ఈ క్రమంలో సార్వత్రిక ఎన్నికల్లో - మిగతా3లో



పాఠకులకు..
శ్రేయోభిలాషులకు..
ప్రకటనకర్తలకు..
దసరా శుభాకాంక్షలు

### సెలవు

నేడు దసరా పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున ఆదివారం పత్రిక వెలువడదు పునర్ధర్శనం సోమవారం.

### అభివృద్ధి వికేంద్రీకరణకు

# కట్టుబడి ఉన్నాం

- జగన్ రెడ్డి తరిమేసిన పరిశ్రమలను మళ్లీ తీసుకువస్తాం
- ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవు
- జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే మేం గేట్లకు తాళ్లు కట్టబోం
- కొలనుకొండలో సింహా కియా షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి



మంగళగిరి

రాష్ట్రానికి టీసీఎస్ ను తానే తీసుకువచ్చినట్లు జగన్ రెడ్డికి ఆత్మ చెప్పిందేమో అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి సమీపంలోని కొలనుకొండలో సింహా కియా కార్ల షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో కూడా చంద్రబాబు నాయుడు గారు కియా మోటార్స్ ను ఏపీకి తీసుకువస్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి లెటర్ రాశారంటూ మాట్లాడారు. ఇప్పుడు టీసీఎస్ విషయంలో జగన్ కు ఆత్మ చెప్పినట్లుంది.. ఆయనే తీసుకువచ్చా డని. జగన్ రెడ్డి పాలనలో ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిర్గతం చేయాలి. - మిగతా3లో



## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు అస్వస్థత

- ఆసుపత్రికి తరలింపు
- గుంటూరు జైలులో ఉన్న నందిగం సురేశ్
- ఇవాళ అస్వస్థతకు గురవడంతో జీజీహెచ్‌కు తరలింపు
- ఓ మహిళ హత్య కేసులోనూ ఆరోపణలు
- నందిగం సురేశ్ ఆరోగ్యం బాగుందన్న వైద్యులు
- గుంటూరు జీజీహెచ్ లో సురేశ్ కు వైద్య పరీక్షలు
- సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ చేసిన వైద్యులు
- తిరిగి గుంటూరు జిల్లా జైలుకు తరలింపు

## యుద్ధాలు చేసే యుగం ఇది కాదు



- యురేసియా, వెస్ట్ ఏషియాలో శాంతి స్థాపన జరగాలి
- యుద్ధ క్షేత్రాల నుంచి సమస్యలకు పరిష్కారాలు దొరకవు
- స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ విధానాల వల్ల ఈ ప్రాంతంలో శాంతి నెలకొంటుంది
- దక్షిణ చైనా సముద్రంలో శాంతి, భద్రత, స్థిరత్వం వల్లే.. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి ఉంటుంది
- చర్చలకు, దౌత్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రధాని నరేంద్ర మోదీ

### వైసీపీ ప్రభుత్వం అవినీతిలో

# విప్లవం సృష్టించింది

- మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు
- ఇళ్లు లేని పేదలు అందరికీ ఐదేళ్లలో శాశ్వత గృహాలు
- రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- కేంద్రం ఇచ్చిన దాదాపు రూ.4,500 కోట్ల నిధులను ప్రక్కదోవ పట్టించి నిరుపేదలకు అన్యాయం చేయడం జరిగింది.
- ప్రజలకు మేలు చేయడానికి, పాదర్శకంగా పాలన అందజేయడానికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకుంది



అమరావతి

గత వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అతా రింటికి దారేది తరహాలో రాష్ట్రంలోని సంపద అంతా తన ఇంటికి వచ్చేలా గత పాలకులు ప్రణాళికలు రచించుకున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలోని నాలగో బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి పార్థసారథి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తన చాంబర్ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలిక చాంబర్‌లో విధులు నిర్వహించారు. తాజాగా చాంబర్ పనులు పూర్తవ్వడంతో ఇవాళ కొత్త చాంబర్‌లోకి మారారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పరిపాలనలో చేసిన తప్పులను - మిగతా3లో



### టాటా ట్రస్ట్ చైర్మన్‌గా

## నోయల్

- టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయెల్ టాటాకు ఆమోదం తెలిపిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు
- రతన్ టాటా సవతి తల్లి కొడుకే నోయెల్ టాటా
- 2000 ఆరంభంలో కంపెనీలోకి అడుగు
- నాటి నుంచి కంపెనీ ఎదుగుదలకు విశేషంగా కృషి చేస్తున్న నోయెల్ టాటా

### నాణ్యతలేని ఉత్పత్తులు

# విక్రయిస్తే ఉపేక్షించబోం

- విజయవాడలో రైతు బజార్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్ లో రైతు బజార్లను సందర్శించిన నాదెండ్ల
- వినియోగదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి



విజయవాడ

ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు విజయవాడలోని రైతుబజార్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్ లో ఉన్న రైతు బజార్లలో ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ రూ.110కి, సన్ ఫ్లవర్ - మిగతా3లో

# అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

2014–19 మధ్య 44వేల పరిశ్రమల ఏర్పాటుతో పాటు 8 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు స్వయంగా వైసీపీ ప్రభుత్వమే శాసనమండలిలో ఒప్పుకుంది. నేడు చంద్రబాబుగారు వచ్చిన తర్వాతనే ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఇందులో భాగంగానే టీసీఎస్, లులు వచ్చాయి. అనేక పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో జగన్ రెడ్డి తరిమివేసిన పరిశ్రమలన్నీ తీసుకువస్తాం.

**అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం**

రాయలసీమకు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, సర్వీసింగ్ ఉత్తరాంధ్రకు తీసుకువస్తాం. విండ్, సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు, సిమెంట్ ఫ్యాక్టరీలు కర్నూలుకు, ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలన్నీ కడప, చిత్తూరుకు, ఆటోమొబైల్స్ అనంతకు తీసుకువస్తాం. ఉభయగోదావరికి ఆక్వా, పెట్రో కెమికల్ పరిశ్రమలు తీసుకువస్తాం. కృష్ణా, గుంటూరులో అనేక పెట్టుబడులు తీసుకువస్తాం. పరిపాలన కేంద్రీకరణతో పాటు అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నాం. బుక్ ల విషయంలో నన్ను చూసి ఇన్ స్పైర్ అయినట్లుంది బ్లూ బుక్, గుడ్ బుక్ అంటున్న వైసీపీ .. తనను చూసి ఇన్ స్పైర్ అయినట్లు ఉంది. పాదయాత్రలో వంద బహిరంగ సభల్లో మాట్లాడాను. రెడ్ బుక్ చూపించి.. చట్టాన్ని ఉల్లంఘించి, ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పాం. ఇప్పటికే యాక్షన్ మొదలైంది. వైసీపీ వేరే పుస్తకాలు పెడితే పెట్టుకోనివ్వండి.. మాకేం భయం లేదు.

**ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవు**

వరదసాయంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. దాదాపు 10 రోజులకు పైగా చంద్రబాబునాయుడు గారు, మంత్రివర్గం మొత్తం ముంపుప్రాంతాల పనులు పర్యవేక్షించారు. ఆనాడు వైకాపా ఎక్కడుంది? వరద బాధితులను ఆదుకునేందుకు కోటి సాయం ప్రకటించిన జగన్ రెడ్డి.. ఎక్కడ ఖర్చుపెట్టారో



చెప్పాలి. మేం వాస్తవాలన్నీ ప్రజల ముందు పెట్టాం. రీహాబిలిటేషన్ యుద్ధప్రాతిపదికన చేపట్టాం. సుమారు రూ.650 కోట్లు ఖర్చుపెట్టాం. ఏవైనా లోటుపాట్లు ఉంటే, సాయం అందకపోతే వివరాలు ఇవ్వాలి. దీనిపై చర్యలు తీసుకుంటాం. తప్పులు సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వైసీపీ మాదిరిగా మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. వరదలు వస్తే జగన్ కనీసం తాడేపల్లి ప్యాలెస్ గేటు దాటలేదు. వాస్తవాలు ఇప్పుడైనా తెలుసుకోవాలి. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు వాస్తవాలు తెలుసు. మేం న్యాయబద్ధంగా వెళ్తాం.

**జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే మేం గేట్లకు తాళ్లు కట్టబోం**

జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే వెళ్లనివ్వండి. ఆయన మాదిరిగా మేం గేట్లకు తాళ్లు కట్టబోం. గతంలో చంద్రబాబు గారు ధర్నా చేయాలంటే అనుమతులు కూడా ఇవ్వలేదు. రాజ్యాంగబద్ధంగా ఎవరైనా ప్రజల్లోకి వెళ్లవచ్చు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గుంటూరులో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే చేపడతాం. అన్నీ పద్ధతి ప్రకారం చేస్తాం. మంగళగిరిలో ఎయిమ్స్ కు నీటి సరఫరాతో పాటు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే చేపడతాం. మూడు నెలల్లో మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతాం. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇస్తాం. పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. సనాతన ధర్మ బోర్డు విషయంలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రోడ్ల నిర్మాణం కూడా త్వరలోనే చేపడతాం. ఐదేళ్లలో రోడ్లను వైసీపీ పట్టించుకోలేదు.

# దుర్గమ్మకు హంస వాహన సేవ రద్దు

**విజయవాడ :** దసరా నవరాత్రులు శనివారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో చివరి రోజు నిర్వహించే దుర్గమ్మ వారి హంస వాహనం సేవను ప్రభుత్వం రద్దు చేసింది. అమ్మవారి జలవిహారం రద్దు కావడంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. కృష్ణా నదిలో నీటి ప్రవాహ స్థాయి అధికంగా ఉంది. అలాగే ఎగువ ప్రాంతం నుంచి దాదాపు 40 క్యూసెకుల వరద నీరు నదిలో ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మ వారి జల విహారాన్ని రద్దు చేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దాంతో దసరా చివరి రోజు దుర్గా ఘాట్‌లోని గంగా సమేత శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో పూజా కైంకర్యాలను దేవస్థానం అధికారులు నిర్వహించనున్నారు. అందుకోసం దేవాదాయ శాఖతోపాటు నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పనులు చేపట్టారు. ప్రతి ఏడాది దసరా చివరి రోజు... కృష్ణానదిలో అమ్మవారు జల విహారం చేస్తారు. కన్నుల పండువగా జరిగే ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మ వారి భక్తులు భారీగా విజయవాడ చేరుకునేవారు. అయితే కృష్ణా నదిలో నీటి ప్రవాహం కారణంగా ఈ ఏడాది అమ్మ వారి జలవిహారాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదీకాక ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద కారణంగా విజయవాడకు వరద నీరు పోటెత్తింది. దీంతో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. అందులోభాగంగా సహాయక చర్యలు చేపట్టింది. దీంతో కొద్ది రోజుల్లోనే విజయవాడకు వరద ముంపు నుంచి



ఉపశమనం లభించినట్లు అయింది.

ఈ వరద కారణంగా విజయవాడ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పిలుపు మేరకు టాలీవుడ్ పరిశ్రమలోని పెద్దలతోపాటు ప్రజలు సైతం భారీగా కదిలి వచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా వరద నష్టంపై అంచనా వేసి నిధులను తక్షణ చర్యల్లో భాగంగా విడుదల చేసింది. ఇంకోవైపు విజయవాడలోని కృష్ణా నదిలో వరద ఉధృతి ఏ మాత్రం తగ్గడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో కృష్ణా నదిలో అమ్మవారికి హంస వాహన సేవను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్టోబర్ 3వ తేదీన ప్రారంభమైన శరన్నవరాత్రులు శనివారంతో ముగియనున్నాయి. ఈ తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అలంకరాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం మహిషాసురమర్ధిని రూపంలో.. శనివారం శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి రూపంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్న సంగతి తెలిసిందే.

# కొత్త మద్యం షాపులకు పోటెత్తిన్న దరఖాస్తులు...

ఏపీలో కొత్త మద్యం షాపులకు దరఖాస్తు గడువు ఈ రాత్రి 7 గంటలకు ముగియనుంది. ఈరోజు చివరి రోజు కావడంతో వైన్ షాపులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇవాళ చివరి రోజు కాగా... ఈరోజు మరో 20 వేల దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు రూ. 1,600 కోట్లకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలో మద్యం షాపులకు అత్యధికంగా, అల్లూరి జిల్లాలో తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. నిన్న అర్ధరాత్రి వరకు ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 113 షాపులకు గాను 4,839 మంది దరఖాస్తు చేసుకున్నారు. అల్లూరి జిల్లాలో మొత్తం 40 వైన్ షాపులకు గాను 869 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అమెరికా, యూరప్ నుంచి కూడా 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

ఇంకోవైపు అబ్కారీ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... ఆన్ లైన్లో దరఖాస్తు కోసం సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుందని... రిజిస్ట్రేషన్ తర్వాత రాత్రి 12 గంటల లోపు దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాంకు డీడీతో నేరుగా ఎక్సైజ్ స్టేషన్లకు వచ్చి దరఖాస్తు సమర్పించేవారు... సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లలో ఉండాలని తెలిపారు. సంబంధిత పత్రాలతో 7 గంటల లోపు వచ్చిన వారికి టోకెన్లు అందించి, క్రమ పద్ధతిలో వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు.

**16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు**

ఏపీలో ఈ నెల 16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు కానుండగా మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. దరఖాస్తుకు నేడే ఆఖరి గడువు.



ఇక గురువారం రాత్రి 8 గంటల వరకు 65,629 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. ఇందులో నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 7,920 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

కాగా, ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ రూపంలో రూ.2లక్షల దరఖాస్తు ఫీజు ఉంది. దీంతో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏకంగా రూ.1,312.58 కోట్ల ఆదాయం వచ్చి చేరింది.

దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం తుది గడువు కావటంతో 20 వేలకు పైగా దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. మొత్తం దరఖాస్తుల సంఖ్య 80 వేలు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**ఆ దుకాణాలకు ఒక్కటే దరఖాస్తు**

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో 80, 81 దుకాణాలకు ఒక్కో దరఖాస్తులే వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. దీంతోపాటు అమరాపురంలోని 84వ దుకాణానికి కూడా ఒకటే టెండర్ వచ్చింది. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని 8, 9 నంబర్ల దుకాణాలకు కేవలం ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేశారు.

అదేవిధంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఏకంగా నాలుగు (175, 182, 183, 187) దుకాణాలకు ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేశారు. వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రిలో 26, 28 నంబరు దుకాణాలది ఇదే పరిస్థితి. అటు అనంతపురం జిల్లా పామిడిలోని 66, పల్నాడు జిల్లా వెల్దుర్తిలోని 98వ నంబరు దుకాణాలకు ఒక్కో దరఖాస్తు మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జగన్

**ఏపీ, తెలంగాణ ప్రజలకు జగన్ పండుగ శుభాకాంక్షలు**

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ బాగుండాలన్న వైసీపీ అధినేత**

**అమ్మవారి కటాక్షం ప్రతి ఒక్కరికీ లభించాలని ఆకాంక్ష**

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పర్వదినాలను పురస్కరించుకుని ఏపీ, తెలంగాణ ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్ట శక్తులపై దైవ శక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునే పండుగ దసరా అని జగన్ వివరించారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా... మంచితనాన్నే అంతిమ విజయం వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని... ఆ కనకదుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జగన్ ఆకాంక్షించారు.

## వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించింది..

-మొదటిపేజీ తరువాయి



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా నాకు ఇల్లు లేదు అనే మాట అనకుండా వచ్చే ఐదేళ్లలో నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్ధేశం చేశారని, ఆ లక్ష్య సాధన దిశగా గృహనిర్మాణ శాఖ ముందుకు అడుగులు వేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార – పౌర సంబంధాలా శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ మొదటి అంతస్తులో ఆధునీకరించబడిన తన చాంబరులో శాస్త్రోత్తంగా శుక్రవారం ఆయన ప్రవేశించారు.

వంద రోజుల పాలనలో ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పింఛన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటిపైనా రంగులు, బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతుందని తెలిపారు.

ఎస్సీలకు, బీసీలకు మేమే చాంపియన్లు అని చెప్పుకునే గత పాలకుల హయాంలో గృహ నిర్మాణ శాఖలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నిరుపేదల గృహ నిర్మాణాలకై కేంద్రం ఇచ్చిన దాదాపు రూ.4,500 కోట్ల నిధులను ప్రక్కదోవ పట్టించి నిరుపేదలకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక్క యూనిట్ కు రూ.2.50 లక్షల ఋణ సహాయాన్ని అందజేస్తే, దాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికై రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు అదనంగా అందజేసే ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిగా రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలోనే కాకుండా, ఇంకా వారికి ఏ విధంగా మేలు చేకూర్చగలమో అనే కోణంలో ఆలోచించి ప్రతిపాదనలు రూపొందించాలని ఈ మధ్య జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లుగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగాయని, రాష్ట్రాన్ని రూ.10.50 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి దింపడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు.

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. కె.రాజబాబు, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

## నాణ్యతలేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోం

-మొదటిపేజీ తరువాయి



ఆయిల్ ను రూ.124కు విక్రయించాలని ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఆ మేరకు రైతు బజార్ లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు ఏర్పాటు చేయించారు. ఇక, ప్రతి రేషన్ కార్డుపై రిఫైన్డ్ ఆయిల్‌ను గరిష్ఠంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో... రాష్ట్రంలోని కోటి 49 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు ద్వారా సబ్సిడీ ధరలపై వంట నూనె అందనుంది.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు అస్వస్థత..

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ గుంటూరు జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ, భుజంలో నొప్పి వస్తున్నట్లు చెప్పడంతో జైలు అధికారులు ఆయన్ను గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

కాగా, అరెస్టైన సమయంలోనే సురేశ్ భుజం నొప్పి ఉన్నట్లు జైలు అధికారులతో చెప్పారు. ఇక చంద్రబాబు ఇంటిపై దాడితో పాటు మరియమ్మ అనే మహిళ హత్య కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు ఆయన్ను తరలించడం జరిగింది. అక్కడ అనారోగ్యానికి గురి కావడంతో వైద్యపరీక్షల కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**నందిగం సురేశ్ ఆరోగ్యం బాగుందన్న వైద్యులు...**

గుంటూరు జిల్లా జైల్లో ఉన్న వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. భుజం, ఛాతీ నొప్పి వస్తోందని జైలు అధికారులకు ఆయన చెప్పడంతో... ఆయనను చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. జీజీహెచ్ లో ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ చేశారు. అనంతరం సురేశ్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు రిపోర్ట్ ఇచ్చారు. దీంతో, ఆయనను ఆసుపత్రి నుంచి తిరిగి జైలుకు పోలీసులు తరలించారు. మరోవైపు నందిగం సురేశ్ వచ్చిన సందర్భంగా ఆసుపత్రి వద్దకు వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. సురేశ్ ను చూసిన ఆయన భార్య కంటతడి పెట్టుకున్నారు. వైసీపీ శ్రేణులకు అభివాదం చెపుతూ పోలీసులతో కలిసి సురేశ్ అక్కడి నుంచి జైలుకు వెళ్లిపోయారు.

## ఔట్ డోర్ ప్రోగ్రాంలు వద్దు..
## సోషల్ మీడియా ముద్దు..

-మొదటిపేజీ తరువాయి

ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ వేగంగా తేరుకున్నట్టు కనిపిస్తోంది. నెలన్నర లోపే వైసీపీ సోషల్ మీడియా ఖాతాలను ఆ పార్టీ యాక్టివేట్ చేసుకుంది. మొదట్లో కొన్నాళ్లు తాడేపల్లిలోని జగన్ నివాసం సమీపంలోని విల్లాల్లో ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకలాపాలను నిర్వహించారు. పోలీస్ కేసులు, సాంకేతిక కారణాలతో మరో ప్రాంతానికి తమ బృందాలను ఆ పార్టీ తరలించేసింది.అధికారానికి దూరమైన తర్వాత వైసీపీ అధ్యక్షుడు తరచూ బెంగుళూరు వెళ్లిపోతున్నా పార్టీ శ్రేణులకు, గతంతో పోలిస్తే వీలైనంత ఎక్కువగానే అందుబాటులో ఉంటున్నారు. మొదట్లో పార్టీ కార్యకర్తల ఆందోళనలు, నిరసన స్వరాలు వినిపించడంతో కార్యకర్తలతో కలవడానికి కూడా ఆ పార్టీ అధినేత విముఖత చూపించారు. పార్టీ శ్రేణుల్ని కలిసే కార్యక్రమాలకు స్వస్తి పలికారు. ?ఆ తర్వాత అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుంటున్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 12.10.24 శనివారం


# డ్రైనేజీలో పసికందు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 11)
మార్కాపురంలో మానవత్వం మంట కలిసింది. పట్టణంలోని కంభం సెంటర్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాలువలో అప్పుడే పుట్టిన శిశువును డ్రైనేజీ కాలవలు శుభ్రం చేస్తుండగా కాలువలో మున్సిపల్ కార్మికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన పసికందును పరిశీలించారు. ఉద్దేశపూర్వకంగా ఎవరో కాలువలో పడేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం


# సింగరాయకొండ వైసీపీపార్టీ గాడిలో పడేనా...?



- బూచేపల్లికి సవాల్‌గా మారిన నేతల వ్యవహార శైలి
- పార్టీలోని టిడిపి కోవర్టులను బహిష్కరిస్తారా
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేది ఎవరు
- గ్రామాల్లో పార్టీకి సహకరించని నాయకులు
- వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి
- రాజకీయ మంత్రం ఇక్కడ ఫలిస్తుందా

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 11)
సింగరాయకొండ మండల వైసీపీపార్టీ గాడిలో పడేనా అంటే ఆ పరిస్థితి నేడు కనుచూపుమేరలో కనిపించడం లేదు. సింగారాయకొండ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై షణ్ముఖ వెలుగు ప్రత్యేక కథనం.....సింగరాయకొండ మండల వైసీపీ పార్టీ రాజకీయ నాయకులు పలువురు పార్టీలో పదవులు పొందారు. ఆ తర్వాత పార్టీని అడ్డం పెట్టుకొని అందిన కాడికి దోచుకున్నారు. పచ్చ నోట్ల కట్టలు వెనకేసుకొని పార్టీకి మేమే దిక్కు, మేము లేనిదే పార్టీ లేదు అని పైకి పార్టీ అధినాయకుల వద్ద కల్లబొల్లి మాటలు చెప్పారు. ఆ తరువాత వారిని నమ్మించి పార్టీలో ఉన్నత పదవులు పొందారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న పెద్దలు చెప్పిన సామెత గుర్తుపెట్టుకున్నారు. మండలంలో క్రియాశీలక రాజకీయంలో నేను సైతం అంటూ ముందుకు వచ్చి పార్టీకి వెన్నుపోటు రాజకీయాలు పొడిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పూర్తిస్థాయిలో లబ్ధి పొంది తెలుగుదేశంపార్టీ నాయకులతో రాజకీయ రహస్య ఒప్పందాలు ముందుగానే కుదుర్చుకొన్నారు కొందరు నేతలు. అధిష్టానం వద్ద ఒక బడా నేత సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉండటం వల్ల ఆయన పుణ్యమా అంటూ ఇక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సింగరాయకొండ మండలం కంచుకోట. అలాంటి మండలం పై గడచిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీలోనే ఉంటూ ఆ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామికి పూర్తిస్థాయిలో ఆయన గెలుపు కోసం వైసీపీ పార్టీలో ఉంటున్న ఓ ఇద్దరు నేతలు టిడిపి కోవర్టులుగా వ్యవహరించారని బాహాటంగానే చర్చ నడుస్తుంది. అమ్మబోతే అడివి... కొనబోతే కొరివి అన్నట్లుగా ఉంది సింగరాయకొండ మండల వైసీపీ రాజకీయాలు. ఇక్కడ వైసిపి పార్టీలో ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూడదు, పార్టీకి కష్టపడి పని చేసేది ఎవరు? పార్టీని అడ్డం పెట్టుకొని పదవులు పొంది ఎన్నికల సమయంలో వెన్నుపోటు రాజకీయాలు చేసిందెవరనేది బహిరంగ రహస్యమే. సింగరాయకొండ మండల పరిధిలో ఉన్న పాకల గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. అనారోగ్య కారణంతో అక్కడ వైసీపీ పార్టీ సర్పంచ్ బీసీ కులస్తుడు మృతి చెందాడు. ఆ తర్వాత బై ఎలక్షన్ వచ్చింది. ఏకంగా ఆ గ్రామ స్థిర నివాసి తెలుగుదేశంపార్టీ సర్పంచ్ అభ్యర్థికి వైసిపి పార్టీ ఓటు బ్యాంకు వేయించారు. మద్యం, పచ్చనోట్లు సొంత నిధులను వెచ్చించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయానికి వైసీపీ స్థానిక నేత సహకరించడం ఎంతవరకు సమంజసం అని గ్రామ ప్రజలు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారికి పార్టీలో పదవులు అవసరమా అనే పరిస్థితి నెలకొంది. కష్టపడి పనిచేసే కార్యకర్తకి విలువ ఇవ్వకుండా ఖద్దరు చొక్కాలు ధరించిన వారికే వైసీపీ అధినేతలు విలువిచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ పార్టీ నూతన అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి సింగరాయకొండ మండల వైసీపీపార్టీ రాజకీయం కత్తి మీద సాములాగే ఉండనుంది. సర్పంచ్ నుంచి మాజీ మంత్రి సురేష్ ఓటమి వరకు వాస్తవ పరిస్థితులను బూచేపల్లి తెలుసుకోవాలని నిజమైన వైసీపీ కార్యకర్తలు చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులను గోప్యంగా తెలుసుకుని పార్టీని (తరువాయి 4లో...)

# నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)
విజయవాడ ఉండవల్లిలో శుక్రవారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని లోకేష్‌ని కోరారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు నియోజకవర్గంలోని పలువురు దాతలు అందించిన రూ.4,65,726 విరాళాన్ని లోకేష్‌కు నాగేశ్వరరావు అందజేశారు.



# వైభవోపేతంగా కళార మహోత్సవం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)
కలకత్తా తర్వాత ఒంగోలుకే ప్రత్యేకమైన కళార మహోత్సవం శుక్రవారం అర్ధరాత్రి కనువిందు చేసింది. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని అంకమ్మపాలెంలోని కాళికాపరమేశ్వరి, బాలాజీరావుపేటలోని కనకదుర్గాదేవి, నల్లూరి నర్సింగ్‌హోం వద్ద ఉన్న బాలత్రిపుర సుందరీదేవి (తరువాయి 4లో...)

# క్రీడలకు పెద్దపీట వేస్తాం

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు**

**ప్రకాశం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**మరిన్ని రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచన**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)
ఒంగోలులో మినీ స్టేడియం నిర్మించిన ఘనత తెలుగుదేశంపార్టీదేనని క్రీడలకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపేట వేస్తోంది అనడానికి ఇది ఒక ఉదాహరణ అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. ఏపీ స్టేట్ ర్యాంకింగ్ టోర్నమెంట్ 2024ను నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఏజే సొల్యూషన్ ఎండి ప్రియా తదితరులను ఆయన అభినందించారు. ఒంగోలు మినీ స్టేడియంలో జరుగుతున్న ఏపీ స్టేట్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి సరదాగా క్రీడాకారులతో ఆటలాడారు. టోర్నమెంట్ ప్రారంభానికి విచ్చేసిన నిర్వాహకులు ఎమ్మెల్యే దామచర్లకు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఒంగోలు మినీ స్టేడియానికి మరిన్ని హంగులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. చుట్టూత వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసింది తానేనని,వాకర్స్ కు (తరువాయి 4లో...)



# వైభవోపేతంగా కళార మహోత్సవం





కళారాలు భక్తులకు భక్తిపారవశ్యాన్ని కలిగించాయి. మేళాతాళాలతో దప్పువిన్యాసాలతో కళాకారుల వేషధారణతో కళార ఉత్సవాలు తిరునాళ్ళ వాతావరణాన్ని తలపించాయి. ఒంగోలు నగర వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతోటి ఆయా ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. యువకులు అమ్మవారి ముందు ఆనందతాండవం చేశారు. మస్తాన్ దర్గా సెంటర్లో ముగ్గురు అమ్మవార్లు ఒకచోటకు వచ్చిన క్రమంలో చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహర్నవమి సందర్భంగా గంటాపాలెంలోని పార్వతమ్మ, నల్లూరి నర్సింగ్ హోం వద్ద ఉన్న లక్ష్మీనరసింహస్వామి, కేశవస్వామిపేటలోని మహిషాసురమర్ధిని కళారాలు నగరంలో సంచరించాయి.





## నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే కదిరి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా. ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కనిగిరి వైసీపీ నాయకులు కదిరి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కంభం ఎస్ఐ నరసింహారావును కలిసిన ఖాజావలి



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 11)
సాధారణ బదిలీలో భాగంగా కొద్దిరోజుల క్రితం కంభం పోలీస్ స్టేషన్‌కి వచ్చిన నూతన ఎస్సై నరసింహారావును కంభం మండల షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధి ఖాజావలి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినా ముందుగా మాకు తెలిసేది విలేకరుల ద్వారానే అని, అలాంటి విలేఖరులను తాము ఎప్పుడూ గౌరవిస్తామన్నారు. ప్రజా సమస్యలు, ట్రాఫిక్ సమస్యల గురించి ఒకరికొకరు సహకరించుకుందామని తెలియజేస్తూ ఖాజావలికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)
ప్రకాశం జిల్లాలోని ప్రజలుకు, నాయకులు, కార్యకర్తలు ప్రకాశం జిల్లా ఎంపీటీసీ అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరాజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా, దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపాల్లో మొదటిది దుర్గా రూపమని, భవ బంధాలతో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి, మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వాత్ర విజయం ప్రాప్తిస్తుందని అందుకే దసరా పండుగను విజయదశమి గా పిలుస్తారని డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారిని పూజించి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని. ప్రకాశం జిల్లా ఎంపీటీసీ అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా... ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గం ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు అభిమానులు ఉన్నారు

## దసరా శుభాకాంక్షలు

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)
దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ "మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## వరుడును ఆశీర్వదించిన నేదురుమల్లి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
రాపూరు మండలం తెగచర్ల గ్రామపంచాయతీ చెందిన రాపూరు మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్ బొడ్డు అవినాష్‌రెడ్డి యొక్క నలుగు వేడుకలను వారి నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తిరుపతి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి, మురళీధర్‌లు నూతన వరుడికి ఆశీర్వచనాలు అందజేశారు. వారి వెంట రాపూరు మండల పాపకన్ను మధురెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్రీడలకు పెద్దపీట వేస్తాం

మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. స్టేట్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ఒంగోలులో నిర్వహించటంగొప్ప విశేషమని పేర్కొన్నారు. చిన్న వయసు నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడాకారులను కు సూచించారు.మరిన్ని రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్ నిర్వహించాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ కిషోర్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎండి హాజీరా బేగం, ట్రెజరర్ ఆర్ రామారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. పల్లవి, కార్పొరేటర్లు గోపి, మాల్యాద్రి, అంబటి ప్రసాదు,క్రీడా ప్రాధికార సంస్థ కన్వీనర్ రాజరాజేశ్వరి,బండారు మదన్, పాల్గొన్నారు. వచ్చిన అతిథులను మెమెంటో శాలువాలతో నిర్వాహకులు సత్కరించారు.





## సింగరాయకొండ వైసీపీపార్టీ గాడిలో పడేనా...?

గాడిలో పెట్టాలని నిజమైన కార్యకర్తలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ తన పట్టును మండలంలో నిలుపుకునేలా నూతన అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. మరి ఆ దిశగా నూతన అధ్యక్షుడు అడుగులు వేస్తారా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. దాంతో పాటు కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవాల్సిన ఆవశ్వకత ఎంతైనా ఉందని స్థానిక నేతలు చెబుతున్నారు.

## రాష్ట్రంలోని ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి అంటే విజయానికి ప్రతిక అని, ప్రతి ఒక్కరు కూడా కష్ట సుఖాలను అధిగమించి విజయం వైపు అడుగులేసేలా ఆ దుర్గామాత ఆశీస్సులతో ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి తన మేధోశక్తితో బాటలు వేస్తూ, ప్రభుత్వాన్ని సుపరిపాలన వైపు ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఆ శక్తి స్వరూపిని ఆశీస్సులు మెండుగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని, అమ్మవారిని ప్రార్థిస్తూ... ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ తొలగింపులు దారుణం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 11)
మార్కాపురం మున్సిపాలిటీలో 30సంవత్సరాలుగా పనిచేస్తున్న 20మంది కార్మికులను అక్రమంగా తొలగించడం దారుణమని మార్కాపురం మున్సిపల్ యూనియన్ నాయకుడు సుబ్బరాయుడు, గొట్టం హరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. విధుల్లోకి తీసుకోకపోతే సహచరులతో కలిసి పట్టణంలో విద్యుత్, నీటి, పైపులు మరమ్మత్తులు వంటివి పూర్తిగా స్తంభింపచేస్తామని, అవసరమైతే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు.

# మండల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు

### టిడిపి మైనార్టీ నాయకులు




**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా. ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని, అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు టీడీపీ మైనార్టీ నాయకులు ఆర్ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్, పత్తు మస్తాన్, మౌలాలిలు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### మాజీమంత్రి శిద్దా రాఘవరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**

మహర్నవమి, విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా వాసులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తుల పై దైవశక్తుల విజయానికి ప్రతీకగా మనం ఈ పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చెడు పైన విజయంగా విజయదశమి పండగ అని, జగజ్జనని ఆశీస్సులు మీకు, మీ కుటుంబాలకు ఉండాలని, ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికీ శుభం కలిగేలా జగన్మాత ఆశీస్సులు ఉండాలని, మీరు చేపట్టిన ప్రతి పని విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయదశమి శుభాకాంక్షలు

### ఒంగోలు ఎంపీ మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**




చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా 10 రోజులపాటు దసరా పండుగను ప్రజలు జరుపుకొంటారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు 9 రాత్రులు (దేవీ నవరాత్రులు-శరన్నవరాత్రులు) జగన్మాత దుర్గాదేవి మహిషాసురునిపై యుద్ధం చేసి అష్టమినాడు వధించి విజయం పొందిన సందర్భంగా 10 వ రోజు ప్రజలు సంతోషంతో విజయదశమి పండుగ జరుపుకుంటారు. ఇదే రోజున శ్రీరాముడు రావణునిపై విజయం సాధించిన దానికి మరియు పాండవులు వనవాసాన్ని దిగ్విజయంగా పూర్తిచేసి జమ్మి చెట్టుపై పెట్టిన ఆయుధాలను తిరిగి తీసుకొనేదానికి ప్రతీకగాను ప్రజలు విజయదశమి పండుగ జరుపుకుంటారు. జిల్లా ప్రజలందరూ శ్రీ దుర్గామాతను పూజించి, అమ్మవారి ఆశీస్సులుపొంది, మంచిగా జీవించుచూ సుఖ - శాంతులు, విజయాలు పొందాలని కోరుచూ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రముఖ షూ కంపెనీ అపాచీలో దారుణ హత్య

### సంఘటనా స్థలంలోనే కుప్ప కూలిపోయిన బాధితురాలు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 11)**

తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టులోని ప్రముఖ షూ తయారీ సంస్థ అపాచీ కంపెనీలో దారుణ హత్య చోటుచేసుకుంది, కంపెనీలో పని చేస్తున్న ఓ వివాహితను సురేష్ అనే యువకుడు కంపెనీలో పని చేస్తున్న సమయంలో కత్తితో దాడి చేశాడు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న తడ పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండప్ప నాయుడు తెలిపారు.

# శ్రీ రాజ రాజేశ్వరి మహిషాసుర వర్ధిని అలంకారం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)**

### పోటెత్తిన భక్త జనం

### గంటలకొద్దీ క్యూలో నిలబడి దర్శనం చేసుకున్న భక్తులు

### భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీస్‌శాఖ ముందు జాగ్రత్త చర్యలు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు అయిన నెల్లూరులోని ప్రముఖ దేవాలయం శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీన్ దృష్టిలో పెట్టుకొని దేవస్థాన కమిటీ వారు, ఆలయ దేవస్థాన ఉత్సవ కమిటీ వారు, అంతకుమించి ప్రత్యేకంగా రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు నెల్లూరు టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి వాటర్ రెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా తొమ్మిదవ రోజైన దుర్గాష్టమి రోజున అమ్మవారికి మహిషాసురుద్దిని అలంకారంతో తీర్చిదిద్దారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఇరుముడి కట్టుకొని అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక మొక్కలు తీర్చుకునే వారికి ఆలయ కమిటీ, అసిస్టెంట్ కమిషనర్, వారు ప్రత్యేక శ్రద్ధలు తీసుకొని ఏర్పాటు చేశారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ ఉత్సవాల సందర్భంగా రాజరాజేశ్వరి దేవస్థానం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా ఎప్పటికప్పుడు దేవస్థానం కమిటీ తోడు ఆలయ కార్య నిర్వహణ అధికారులతోటి చర్చలు జరిపి ఏర్పాటు చేయడం ఈ ఉత్సవంలో విశేషం. పోలీసు శాఖ కూడా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా ఉదయం నుంచి రాజరాజేశ్వరి గుడికి పోయే రహదారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీనివల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తీసుకున్న చర్యల వల్ల ఎప్పటికప్పుడు వారి పర్యవేక్షణతో అధికారులకు దేవస్థానం కమిటీ వారికి సూచనలు ఇవ్వడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సామాన్య భక్తుడు కూడా అమ్మవారిని దర్శనం







చేసుకున్నారు. ఈరోజు అమ్మవారిని దర్శనం చేసుకున్న వారిలో వివిఐపీలు, వీఐపీలు, ఇరుముడి కట్టుకొని మాయదారిన ధరించిన భక్తులు, సామాన్య భక్తులు కు అమ్మవారి దర్శనం కల్పించడంలో కీలక కీలక పాత్ర పోషించిన రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మిక రసానందాన్ని పంచిన వినోద్ కుమార్ గానలహరి

### నేత్రపర్వంగా శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**



ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాలు భక్త జన మనో రంజకంగా సాగుతున్నాయి. శ్రీవారి ఊంజల సేవ సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీగిరి ఆస్థాన మండపంలో ఏర్పాటైన భక్తి సంగీత విభావరి భక్తులను విశేషంగా అలరించింది. ప్రముఖ గాయకులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ పద కవితా పితామహుడుగా పేరొందిన తాళ్ళపాక అన్నమాచార్యులు విరచిత సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను ఆధ్యాత్మిక రసాంబుధిలో ఓల లాడించారు. అన్ని మంత్రములు ఇందే ఆవహించెను, కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు, ఈ పాదమే కదా ఇలయెల్ల కొలిచినది వంటి సంకీర్తనలతో వినోద్ కుమార్ కలియుగ వైకుంఠాన్ని భక్తుల కనుల ఎదుట సాక్షాత్కరింప చేసారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించి భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారితో పాటు ఉభయ దేవేరులను ముత్యాల హారాలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి గాయకులు వినోద్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా శని వారం సాయంత్రం 7 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం.. అద్దంకికి చెందిన స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.



# ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 11)**



రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు పంచాయతి వికేఆర్పై గిరిజన కాలని కూడలిలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ పాలకమండలి మాజీ సభ్యులు, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. బాణసంచా పేలుళ్ళ నడుమ బారీ జన వాహిని నడుము కేక్ కట్ చేసి స్థానికుల సమక్షంలో స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి గుర్తుచేసుకున్నారు అలాగే పార్టీకి పెద్దాయన సేవలు గురించి మాట్లాడారు. ప్రజాసేవకు,సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ శ్రేణులకు ఆయన అండగా ఉండేవిధంగా అన్నిరకాలుగా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా వుండేందుకు ఆదేవదేవుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి,అయ్యప్పస్వామి ఆశీస్సులు వుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,స్థానిక ఎంపీటీసీ సభ్యులు సామర్ల భువనేశ్వరి హరి,దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తిలక్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్,ఎంపీపీ బర్త దామోదర్ రెడ్డి,మండల కార్యదర్శి మాధవయ్య,ఉప సర్పంచ్ మహేంద్ర, పార్టీ నాయకులు నాగరాజు,సురేష్, రమేష్, మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి తీసుకుని దీపావళి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 11)**

అనుమతి తీసుకుని మాత్రమే దీపావళి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని కనిగిరి సిఐ, పట్టణ ఎస్ఐ శ్రీరాంలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాణసంచా దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు ముందుగా పోలీసు, ఫైరు, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ నుండి తగు పర్మిషన్లు తీసుకొని దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇళ్ల వద్ద బాణసంచాను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగకు ముందే ముందస్తుగా ఎటువంటి బాణాసంచాను తీసుకుని వచ్చి గూడెంలలో, ఇళ్లల్లో భద్రపరుచు కుంటే వారిపై తగిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# చెరువు కట్ట ధ్వంసంపై కేసు నమోదు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)**

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామస్తులైన మోటుపల్లి వెంకటేశ్వర్లు, ఘోరాల వీరాస్వామి సదరు ఇరువురు కలిసి కృష్ణాపురం చెరువు యొక్క కట్టను ధ్వంసం చేసినట్లు అదే గ్రామస్తులు ద్వారా సదరు విషయం తెలుసుకొని జల వనరుల శాఖ సహాయక కార్య నిర్వహణ ఇంజనీర్ యూ.సీతారామయ్య ప్రభుత్వ ఆస్తులను పై తెలిపిన వారు ధ్వంసం చేసినట్లు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన రిపోర్టు మేరకు ఉలవపాడు ఎస్ఐ కె.అంకమ్మ ఫిర్యాదును స్వీకరించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**శ్రీ మహిషాసుర మర్ధని అలంకారంతో అమ్మవారు**
**షోడషోపచార హారతులతో భక్తులను కరుణించిన వాసవి అమ్మవారు**
**విశేష పూజలు నిర్వహించిన**
**మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు**



షోడషోపచార హారతులు సమర్పించిన శిద్దా లక్ష్మి పద్మావతి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 11)
దసరా దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు తొమ్మిదవ రోజు శుక్రవారం నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధని తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవిని, పార్వతి దేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. క్షేత్రంలో కొలువైవున్న వాసవి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో అమ్మవారికి 16 హారతులు ఏక హారతి, పంచ హారతి, నవరత్న హారతి, స్వర్ణ, రజిత, వజ్ర, గజ హారతి, మయూరి, కెంపు, సింహ, పగడ, ముత్యాల, పుష్పాల, కుంభ హారతి, అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు,పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకాలు,శ్రీ చక్రార్చన, ఉభయదాతలతో వాసవి మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం శ్రీ నగరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమం శ్రీ చక్రార్చన నవావరణ పూజా కార్యక్రమం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. శనివారం విజయ దశమి సందర్భంగా ఉదయం అమ్మవారు శ్రీ రాజా రాజేశ్వరి అలంకరణ,సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి అలంకరణ, సాయంత్రం క్షేత్రంలో కొలువైవున్న ఉత్సవ మూర్తుల పార్వేట వేడుకలు, శమీ పూజ నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు హరి వెంకట కుమారా చార్యులు భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### ఎస్ఐ మహేంద్ర




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 11)
మనం నిత్యం పూజించే సకల దేవతలు చెడు పై విజయం సాగించిన రోజు విజయదశమి అని ఈ విజయదశమి సందర్భంగా ప్రత్యేకంగా సింగరాయకొండ మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేకంగా విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సింగరాయకొండ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి.మహేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కలసి మెలసి ఉండి ప్రతి ఒక్కరూ విజయదశమి రోజు నుంచి తమ తమ కోరికల ప్రకారం ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి విజయంతో ప్రతి ఒక్కరు స్త్రీ పురుషుడు చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరు విజయ పదములు ముందుకు సాగాలని ఎస్సై బి.మహేంద్ర మండల ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉండేవిధంగా కోరుకుంటున్నారని ఎస్సై బి.మహేంద్ర ప్రజలకు తెలియజేస్తున్నాడు . అంతేగాక ప్రకాశం జిల్లా పోలీస్ బాస్ కి ప్రత్యేకంగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా పోలీస్ యంత్రాంగానికి అలాగే సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సిబ్బందికి పోలీస్ స్టేషన్ సిబ్బందికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలను ఎస్ఐ బి మహేంద్ర తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
కావలి నియోజకవర్గం ప్రజలకు స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం పూజించే దేవుళ్ళు విజయం సాధించిన రోజు దశమని, కష్టాల నుంచి విజయానికి లాంటి పలికే విజయదశమి అన్నారు. ప్రజలందరూ తమ జీవితంలో విజయంతో ముందుకు పోవాలని వారికి భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని ఆయన మనసారా కోరుకున్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 11)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారం తో నవజీవన్ ఆర్గనైజేషన్ - సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " మీకు తెలుసా? కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సును సూళ్లూరుపేట మండలంలోని కదిరి గ్రామం నందు ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులుతో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలియజేస్తూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పారు. ఈ కార్యక్రమం లో నవజీవన్ - సి.సి- పి.యు- ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూ లు అయిన టి. నందిని , కె. మంజుల , ఎ.యన్.యమ్ అయిన జి. హరిత, పి.ఇ లు, 30 మంది గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది. తదుపరి బాలాజి కాలనీ ఏరియాలో కూడా అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో 80 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 19 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలిపారు.

# విద్యుత్ శాఖ అతిథి గృహాన్ని ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరెంటు ఆఫీస్‌లో విద్యుత్ శాఖ అతిథి గృహమును శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు. అత్యాధునిక వసతులతో అతిథి గృహాన్ని నిర్మించారు. చూడచక్కగా, మంచి వసతులతో నిర్మించిన విద్యుత్ శాఖ ఎస్.ఈ ఇతర అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నిర్మించడం చాలా సులభం, నిర్వహణ చాలా కష్టం. పది కాలాలపాటు బాగుండాలంటే నిర్వహణను జాగ్రత్తగా





చూసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, బీజేపీ నాయకులు గడ్డం విజయ్ కుమార్, టీడీపీ నాయకులు ఉప్పు భాస్కర్, రమణయ్య నాయుడు, రమణ, అరవింద్, భరత్, సుబ్బ రాజు, ప్రణీత్, తరుణ్, జనసేన నాయకులు బిల్లా ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు

### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతోజరుపుకోవాలని ఆయన అన్నారు. దుష్ట శిక్షణకు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలుజరుపుకుంటారని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## విజయదశమి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, కందుకూరు ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందిభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)
దసరా పండుగ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి పండుగ సందర్భంగా మనలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం సాధించడమే దసరా ప్రధాన సందేశమని అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని కోరుకుంటూ. పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## అవాంఛనీయ ఘటనలకు పలుపడితే కఠిన చర్యలు తప్పవు

### సింగరాయకొండసర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య




(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, అక్టోబర్ 11)
దసరా పండుగ అన్ని మతాల ప్రజలు నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా జరుపుకోవాలన్నారు. దసరా ఉత్సవాల పేరుతో అశ్లీల సాంస్కృతిక కార్యక్రమాలు చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని పండుగ సందర్భంగా పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎంపీడీవోగా జాన్ సుందరం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 11)
ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా పెద్దారవీడు మండల నూతన ఎంపీడీవోగా ఎస్.జాన్ సుందరం నియమితులయ్యారు. ఇంతకుముందు ఒంగోలులోని జెడ్పి కార్యాలయంలో యోగా పని చేస్తూ సాధన బదిలీలో శుక్రవారం పెద్దారవీడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాన్ సుందరం బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందెలా చూస్తామని తెలిపారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 11)
కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందిభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలలు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు

### టిడిపి నాయకులు నర్సింగ్ సాంబయ్య



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా... ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పామూరు టిడిపి నాయకులు నర్సింగ్ సాంబయ్య తెలిపారు.

## స్థలంలో అక్రమంగా ప్రవేశించి దాడి కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 11)
మండల పరిధిలోని బద్దిపూడి గ్రామం నివాసి కందుల శ్రీను అనువారికి గల 3.5 సెంట్లు ఇంటి స్థలంలో కందుల శీను అన్న కుమారులైన కందుల రాము, కందుల నాగరాజు, కందుల పద్మ అనువారలు సదరు కందుల శ్రీను స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి స్థలంలోని చెట్లను కొట్టివేశారని , అంతేగాక ఎందుకిలా చేశారని ప్రశ్నించినందుకు కందుల శ్రీనుని తిట్టి కొట్టబోయినట్లు, కందుల శీను పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలవపాడు ఎస్ఐ కె.అంకమ్మ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డీఎస్సీ పరీక్షకు ఉచిత వసతి, శిక్షణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డీఎస్సీ పరీక్షకు ఉచిత బోధన, ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో 3 నెలల పాటు అభ్యర్థులు శిక్షణ పొందుటకు జ్ఞానభూమి.ఏపీ.జిఓవి. ఇన్ ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకునేందుకు ఈ నెల 11నుంచి ఈ నెల 21వ తేదీ వరకు అవకాశం కల్పించారన్నారు. అభ్యర్థులు ఈ విద్యార్హతలు కలిగినవారు అర్హులు. ఎస్.జి.టి.లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్, టెట్, స్కూల్ అసిస్టెంట్స్కు డిగ్రీ , బి.ఈడి , టెట్ కలిగి ఉండవలెను. అభ్యర్థుల వార్షికాదాయం రూ.2,50,000ల లోపు కలిగిన విద్యార్థులు అందరూ అర్హులన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయమును సద్వినియోగం చేసుకొని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకొనుటకు ప్రభుత్వం కల్పించిన అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఎన్. లక్ష్మా నాయక్, డిప్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు పత్రికా ముఖంగా తెలిపారు.

# నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నవాబ్ పేట రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరకు వంట నూనెలు అందించే కౌంటర్ను రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన బి పి టి రకం బియ్యం, కందిపప్పు, పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్ తక్కువ ధరకు అందించేందుకు జిల్లా లో 18 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా కందిపప్పు కేజీ రూ.150, బిపిటి రకం స్టీమ్ రైస్ కేజీ రూ.45, రా రైస్ కేజీ రూ.47లతో పాటు నేటి నుండి పామాయిల్ లీటర్ రూ.110, సన్ఫ్లర్ ఆయిల్ లీటర్ రూ.124లకు విక్రయిస్తున్నామన్నారు. ఒక్కో రేషన్ కార్డు పై 3 లీటర్ల పామోలిన్, ఒక లీటర్ సన్ఫ్లవర్ ఆయిల్ అందించడం జరుగుతుందన్నారు. అదే



విధంగా టమోటాలను కేజీ రూ.42, ఉల్లిపాయలు కేజీ రూ.32లకు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు నిత్యవసరాలను సరసమైన ధరలకు అందించేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. రేషన్ షాపులను పటిష్టం చేసి, బహిరంగ మార్కెట్లో ధరలను నియంత్రించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత తదితరులు పాల్గొన్నారు.





# అర్బన్ కాలనీకి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### డ్రైనేజ్ కాలువలు నిర్మించాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 11)
సిపిఎం పార్టీ శాఖ మహాసభ స్థానిక కంభం పట్టణంలో ఏర్పాటు చేసిన సిపిఎం నాయకులు నూతన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా షేక్ అన్వర్ నియమితులయ్యారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు టి తిరుపతిరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయినా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయి తన విధానం కనపడటం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలు తగ్గించడంలో ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు అమలకు సంబంధించిన విధానం అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఆసక్తి చూపాలని అన్నారు. ప్రజల యొక్క సమస్యలు పక్కదోవ పట్టించేందుకు ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రజల యొక్క సెంటిమెంటును ప్రభుత్వ అసంతృవైపు మళ్లించకుండా ఉండేందుకు లడ్డు రాజకీయం లాంటి అంశాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. పార్టీ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన షేక్ అన్వర్ మాట్లాడుతూ అర్బన్ కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, కాలనీలో డ్రైనేజీ సైడ్ కాలువలు నిర్మించాలని, కాలనీకి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ సభ్యులు బి పాండురంగారావు టి ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు. తరువాత కంభం బస్టాండ్ నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పి దానం అధ్యక్షత వహించారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

### బాలికల చదువు అవనికి వెలుగు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 11)
అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి నగర్ గిరిజన కాలనీలోని బాలికల మధ్య మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సహకారంతో కనిగిరి మండల న్యాయ సేవాధికారి సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, జి ఎస్ అండ్ జీ డి కే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య ప్రోత్సహించడానికి అనేక పథకాలు ఏర్పాటు చేసిందని వివరించారు. బేటీ బచావో- బేటి పడావో స్ఫూర్తితో బాలికల నిష్పక్ష శాతాన్ని పెరిగిందని అన్నారు. బాలికలకు పౌష్టికాహారం, విద్య ప్రాముఖ్యత గురించి, మరియు




వారి హక్కులు చట్టాలపై అవగాహన కలిగించ్చారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ కోఆర్డినేటర్ గంధం శామ్యూల్ గెర్సోమ్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్,అంగన్వాడి టీచర్ దుర్గా ఆశ కార్యకర్తలు పద్మ షారోన్, మేరీ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### మాజీ ఎంపీ, నెల్లూరు జిల్లా పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)
దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు నెల్లూరు జిల్లా పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన తెలిపారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, జిల్లాలోని ప్రతిఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ రాజరాజేశ్వరిదేవి అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)
దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని ఎంపీటీసీ బొల్ల నరసింహారావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, మండలంలో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**
ప్రకాశం జిల్లా అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ప్రకాశం జిల్లా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆకాంక్షించారు.

## మండల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)**
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా... ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, అక్టోబర్ 11)**
విజయవాడ వరద బాధితులకు ఒంగోలు నగరంలోని ప్రముఖుల నుండి సేకరించిన రూ.8,81,748లను మంత్రి నారా లోకేష్‌కి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదివారం అందజేశారు. రవీంద్ర భారతి స్కూల్ రూ.1,25,000, పోతినేని వెంకట్రావు రూ.25,000, అయ్యప్ప సేవా సంఘం నల్లమల్లి బద్రి రూ.1,00,000, ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రూ.25,116, కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ రూ.1,00,000, గురజాల హనుమంతరావు రూ.1,25,116, ప్రకాశం డిస్ట్రిక్ట్ డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రూ.2,00,000, ఎక్స్ సర్వీస్మెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు రూ.1,70,000, జి.కోటేశ్వరరావు రూ.11,516 రూపాయలు జనార్ధన్‌కి అందజేశారు.




## తూనికల కొలతల శాఖ మెరుపు దాడులు

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 11)**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో నెల్లూరు తూనికలు కొలతలు సంబంధించిన అధికారులు సూళ్లూరుపేట పట్టణంలో మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా రెండు గ్యాస్ ఏజెన్సీలపై, రెండు బియ్యం దుకాణాలు పైన వేటు వేశారు. గ్యాస్ ఏజెన్సీల్లో డిక్లరేషన్ సరిగా లేదన్న దానితో వారి పైన కేసు నమోదు చేయగా బియ్యం దుకాణాల్లో తూనికలు కొలతలు సరిగా లేవన్న దానితో వారిపై కేసు నమోదు చేశారు.



## పన్నులు లేని నిర్మాణాలు గుర్తించాలి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 11)**
మార్కాపురం పట్టణ పరిధిలోని పన్నులు లేని భవనాల నిర్మాణాలు గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు సూచించారు. గురువారం అడ్మిన్ సెక్రటరీలతో తన ఛాంబర్లో సమావేశయ్యారు. ఆన్ అసైన్డ్, అండర్ అసైన్డ్ భవనాలు గుర్తించి పన్నుల పరిధిలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో పట్టాను అఫ్జల్ ఖాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**
విజయాలను అందించే విజయదశమి సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మం పై ధర్మం , చెడుపై మంచి సాధించిన విజయంగా విజయదశమి పండుగను భారతీయులందరూ ఎంతో శ్రద్ధ, శక్తులతో పది రోజులపాటు దుర్గాదేవిని నియమ, నిష్ఠలతో పూజించి జరుపుకునే పండుగ దసరా పండుగ. జిల్లా ప్రజలందరికీ ఈ విజయదశమి నుండే విజయాలు పరంపర కొనసాగే విధంగా ఆ శ్రీరాముడి ఆశీస్సులు, కృపా,కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### ఏఎంసి చైర్మన్ యారవ

**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 11)**
మహర్నవమి, విజయదశమి పర్వదినం సందర్భంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా మనం ఈ పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చెడు పైన విజయంగా విజయదశమి పండగ అని, జగజ్జనని ఆశీస్సులు మీకు మీ కుటుంబాలకు ఉండాలని ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికీ శుభం కలిగేలా జగన్మాత ఆశీస్సులు ఉండాలని, మీరు చేపట్టిన ప్రతి పని విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.



## జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 11)**
విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే



విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బండి బండి రైలు బండి మా ఊరు వచ్చింది రైలు బండి....

సువిశాల స్వప్నాల రహదారి పొదిలి.
పురాతన శిధిలాల కదలి పొదిలి.
పచ్చనైన పల్లె పైరుగాలి పొదిలి.
అలాంటి నా ఊరికి...కొత్త వైభవం చేకూరింది.
కూ కూ చికుబుకు చికుబుకుమంటూ నా ఊరికి వచ్చింది రైలు బండి.
చంద్రుని చల్లని కాంతిలో సేద్దతీరుతున్న
నా పల్లెను ఉదయాన్నే నిదుర లేపుతుంది.
ఆ నాటి నిరీక్షనకు నిదర్శనం ఈ బండి.
వయ్యారి భామ పొడవాటి జడలా ఉంది ఈ బండి.
భగభగ భానుడు వేడితో...
పొగలు కక్కుతూ ముందుకు సాగుతుంది.
అటునుంచి ఇటు, ఇటు నుంచి అటు...
కారు కంటే వేగంగా వెళ్తుంది ఈ బండి.
జోరు జోరు గా దాని మోత...
కొత్త సందడిని తెచ్చింది గా.
కొన్ని తరాల ఆకాంక్ష...
నేటి తరంలో క్రొంగొత్త మెరుగులు దిద్దుకొని..
సురక్షితమైన ప్రయాణానిచ్చి...
గమ్యానికి చేరువ చేయాలని...
హర్షిస్తున్నాను.

మీ
పొదిలి శ్రావణి



# గోవిందుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి పొంగూరు నారాయణ దంపతులు

### స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన దంపతులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 11)**
నెల్లూరులోని మంత్రి నివాసం వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పొంగూరు దంపతులకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ, పొంగూరు రమాదేవీలు శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరిపై గోవిందుడి ఆశీస్సులు, దీవెన్నలు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 11)**
ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని దేవాంగ నగర్ లో శుక్రవారం ఆయన పర్యటించి, సీజనల్ వ్యాధుల పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మన ఇళ్లను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే, దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. దేవాంగ నగర్ లో ఉన్న పిచ్చి మొక్కలు, చిల్ల చెట్లు ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com